# పెళ్ళి చూపులు

రచన :
ఆదిభట్ల పద్మావతి.

(గత సంచిక తరువాయి)

అనుకున్నట్లు నిన్నే నిన్ను అడగాలని అనుకున్నాను కానీ మన ప్రయాణంనుంచి అది మరచిపోయా పద ఉంటే మరేం టాయిలెట్ అవసరం లేదా అంది సుచరిత.

"ఏం ఇలా వెళితే హాలువాళ్లు రానివ్వరా?" అంది కవిత.

"వాళ్లు రానివ్వరనా, చూసే వాళ్ళకి బాగుండదని తరువాత ప్రొద్దుటనుండి ఈ దీక్షా వస్త్రాలతో వున్నామా ఎంతసేపు రెండు నిముషాలలో మార్చేసుకుందాం రా" అని తొందర చేసింది కవితను సుచరిత.

ఇద్దరూ లోపలికి వెళ్ళారు. పాలనురగలాంటి తెల్లని ఫుల్ వాయిల్ చీర అటువంటిదే తెల్లని రూబీ జాకెట్టు వేసుకొని ఒక చంపకి అప్పుడే వికసించిన తెల్లని గులాబీ పూవు పెట్టుకొని అయిదు నిముషాలలో తయారయింది కవిత, కవితకి అంతా అపోజిట్‌గా ఎర్రని ఫుల్ వాయిల్ సారీ అదే రంగు రూబీ జాకెట్టు చంపకి ఎర్రని గులాబి పెట్టుకొని తయారైంది సుచరిత. ఇద్దరూ బయలు దేరారు హాలుకి.

• • •

అప్పటికే హాలు చాలా మట్టుకి నిండిపోయింది వీళ్ళ కోసం వేసినట్లు రెండు కుర్చీలు ఖాళీగా వున్నాయి. వీళ్ళిద్దరూ టికెట్లు కొనుక్కొని హాల్లోకి ఎంటరవుతూ వుంటే లైట్లు ఆరిపోయాయి. టైటిల్సు బిగిన్ చేసారు. గేటు దగ్గర వున్న కుర్రాడు టార్చి పట్టుకొని వాళ్ళ టికెట్ల మీద నెంబర్లు చూసి కుర్చీలను చూపించాడు సినిమా బిగిన్ అయిపోయిందన్న తొందరలో ప్రక్కన కుర్చీల వైపు చూడకుండా ముందు కవిత తరువాత సుచరిత కూర్చున్నారు.

తన ప్రక్కన కూర్చున్నది ఎవరని చూడని సుధీర్ ఇంటర్వల్‌లో లైట్లు వెలిగేసరికి సుచరిత వైపు తిరిగి మాట్లాడుతున్న కవితను చూడగానే అతని హృదయం తెలియని ఆనంద తీరాలలో పరవశించి తేలుతోంది ఆమె ప్రక్కన వున్న సుచరిత అతని కంటికి కనుపించలేదు, తను కోరుకున్న కన్యను వివాహమాడి ఆమెతో సినిమాకు వచ్చినట్లు ఫీలైయ్యాడు. అనుకోకుండా లైట్లు ఆరీ ఆరడంతో అతని చెయ్యి అతనికి కవితకి మధ్యన వున్న కుర్చీ హేండిల్ పై వున్న ఆమె చేతిమీద పడడంతో తృళ్ళి పడింది కవిత.

ఐయామ్‌సారీ "చూసుకోలేదు అన్నాడు ఆ స్పర్శ మరవలేనని అనుకున్న సుధీర్."

తన చేతిని దానిమీద నుండి తీసి వేసి సుచరిత వైపు జరిగి "ఈ మగాళ్లు కావాలని కొకారపు పనులు చేయడం సారీలు గీరీలు అనడం ఎందుకో మరి తెలియదు అంది నెమ్మదిగా సుచరిత మొఖంలోకి చూస్తూ" కవిత నువ్వు మరీనూ నేను అలాంటివి ఏవీ అసలు పట్టించుకోను చూసీ చూడనట్లు ఊరుకోవాలి.

సినిమా పూర్తి అయి బయటకి వచ్చారు వీధిలో లైట్లు అన్నీ ఆరిపోయాయి టైము చూస్తే పదయింది "ఇటువంటి టైములో రిక్షాలో వెళితే మంచిది కాదు వాడు మత్తుగా తాగేసి వుంటాడు, ఎటైనా ఈడ్చుకు పోతే ఏం చేయాలి ఇప్పుడు" అంది కవిత.

"చూద్దాం ఓ పది మినిషాలు ఇక్కడే నిలబడి, ఈ లోగా లైట్లు రాకపోతాయా" అంది సుచరిత.

కానీ హాలువద్దనుండి జనం ఒక్కొక్కరే వెళ్ళిపోగారు వీళ్ళని అనుసరించి వెనుక నిలబడ్డ సుధీర్ ఇంకా అక్కడే వున్నాడు.

ఆ ప్రక్కనే వున్న కిళ్లీ కొట్టులో వున్న పెట్రోమాక్సు లైటు కాంతిలో సుచరిత సుధీర్‌ని చూసి "నమస్కారమండీ సుధీర్ గారూ అన్నయ్య బెంగుళూర్ వెళ్ళిపోయాక మీరు రావడమే మానేసారు" అంది తమకి ఇంటిదాకా తోడున్నాడన్న ధైర్యంతో అతన్ని పలుకరిస్తూ.

అన్నయ్యా! నాకూ లెటర్సు కరస్పాండెన్స్ జరుగుతూనే వున్నాయి అతనొచ్చినపుడే రావడం అలవాటై పోయింది. ఏం ఇంకా మేరేజ్ చేసుకోడా శ్రీధర్? అన్నాడు, కవిత ఎవరో తెలుసుకోవాలని చూస్తూ.

'నెక్స్ట్ న్యూఇయర్ చేస్తానని నాన్నగారంటున్నారు మా మావయ్య కూతురేగా? ఆవిడ ఎమ్. ఏ ఈ ఏడాదిలో పూర్తవుతుందని అన్నట్లు, ఈమెను పరిచయం చేయలేదుగా ఈమె పేరు కవిత నా క్లాస్‌మేట్. ఏమండీ మీరో చిన్న హెల్ప్ చేసిపెట్టాలి చేస్తారా? మీరు ఇప్పుడు మా వీధిలోనే ఉంటున్నారా?"

సుచరిత చెప్పిందంతా విన్న సుధీర్ "అదేమిటో సెలవీయండి. అవకాశం అయితే అలాగే చేస్తాను. అక్కడే నేనుండేది.

"అయితే ఇంకేం మీరు మా యింటివరకూ సాయం రాగలరా?"

'ఓ తప్పకుండా నేనే ఆ మాట అనవలసిన మాట నేను. అక్కడే దాదా వుండేది రూమ్ మార్చలేదు. మీరిద్దరూ ఆ రిక్షా ఎక్కండి అంటూ వెనుకే తన స్కూటర్ని తీసుకొని బయలుదేరాడు సుధీర్.

* * *

అప్పుడప్పుడు కాలేజీనుండి వస్తూనో మరెక్కడికేనా వెళుతున్నప్పుడో వస్తున్నప్పుడో తరచూ కలుసుకుంటూ ఉండేవారు కవిత, సుచరిత, సుధీర్లు. పెద్దగ మాట లేకుండా సరదాగా కబుర్లు చెప్పుకుంటూ నవ్వుతూ నవ్విస్తూ ఉండేవాడు సుధీర్.

కవిత కూడా వాళ్ళతో కలిసిపోయేది.

సుచరిత ఏ కారణం చేతేనా కాలేజీకి ఆబ్సెంట్ అయినా ఆ రోజు కవిత ఒక్కర్తే యింటికి వచ్చేది. ఆ సమయాలలో సుధీర్‌కి కవిత కనబడితే ఎంతో ఉత్సాహంతో మాట్లాడేవాడు. అలాగే ఒక రోజు ఇటువంటి సదావకాశం రాగని ఒక్కర్తి యింటికి వస్తూ వుంటే కవిత చేత ఒక లెటర్ అందిస్తూ దయచేసి నా మీద ఎటువంటి దుర అభిప్రాయం పెట్టుకొని కోపం తెచ్చుకోనక యిది శాంతం చదివి మీ అభిప్రాయం తెలియజేయండి" అని ఆమె దగ్గరనుండి ఎటువంటి సమాధానానికి ఎదురు చూడకుండా వెళ్ళిపోయాడు సుధీర్.

ఇంటికి వచ్చిన కవిత తనకని కేటాయించిన గదిలోకి వెళ్ళిపోయి అతనిచ్చిన ఉత్తరం యిప్పింది. ఇదే మామూలుగా అయితే సుచరిత తన రూమ్‌లోకి వచ్చేది. కాని

TRADE MARK
PANJU TEX
సాటిలేని
పంజుటెక్స్
Pటెక్స్ హీరో
హాంకాంగ్ ఫైన్
మరియు అనేక రకముల తయారీలు
తయారీదారులు:
ది పంజు టెక్స్‌టైల్స్
తిరుపూరు-638602.

రెండు రోజులనుండి జ్వరం రావటం చేత తనే సుచరితను చూడడానికి వెళ్ళవలసి వస్తోంది. అందుకే ధైర్యంగా ఉత్తరం చదువసాగింది.

ప్రియమైన కవితగార్కి—

నా ఉత్తరం పూర్తిగా చదివిన తరువాత మీ అభిప్రాయం తెలియజేయండి. నేను మొదట సినీమా హాల్లులో చూడకముందే మీరు నా హృదయాన్ని వశపరచుకొన్నారు. అది ఎలా అని మీరు అడగవచ్చు! నేను ఈ ఊళ్ళో యూనివర్‌సిటీలో లెక్చరర్‌గా పని చేస్తున్నాను మీరు సుచరిత కాలేజీకి వెళ్లేటపుడు వచ్చేటపుడు కూడా నాకు ఎదురైయ్యే వారు. నాకు ఉద్యోగం అవక మునుపు సుచరిత అన్నయ్యతో స్నేహం వుండేది కానీ ఆ యింటివారితో అంత పరిచయం లేదు నాకు. నాకు చాలా పెళ్ళి సంబంధాలు వచ్చాయి, కాని మిమ్ములను చూసిన నా కళ్ళు మరెవరినీ చూడ్డానికి అంగీకరించడం లేదు. ఏదో ఒక వంకతో పెళ్ళి విషయంలో మా నాన్నని తప్పించుకొని వస్తున్నాను. ఇది ఒకళ్ళతో అయ్యే పని కాదు. మీరు కూడా అంగీకరిస్తే మా నాన్నగారికి తెలియపరుస్తాను నా అభి

ప్రాయం. వెంటనే మీయొక్క అభిప్రాయాన్ని ముఖతః గాని వ్రాత రూపంలోగాని తెలియచేయవలెను.

ఇట్లు
మీ రంగీకరిస్తే మీ సాంగత్యంకోరే
మీ సుధీర్.

ఈ మాటలు ప్రతి రోజూ వాడూ చదివేవే. తన అభిప్రాయాలన్నీ వేరు. తాను వివాహం అయిన తరువాతే ఆ వ్యక్తిని ప్రేమించాలి వివాహానికి ముందు అతనితో పరిచయం వుండకూడదని అనుకుంది. ఆ మాటలే ఆ రోజు సాయంత్రం పార్కులో సుధీర్ ని కలిసి "మీరు మరోలా అనుకోనని అంటే నా అభిప్రాయం తెలుపుదామని వచ్చాను." అంది తలదించుకొని కాలిబొటన వేలితో తివాచీలా పరచివున్న పచ్చగడ్డిపై రాస్తూ.

"చెప్పండి. సంకోచం ఎందుకు? మీరేది చెప్పినా వినాలనే వచ్చాను. మీకు అంగీకారం లేకపోతే ఇందులో బలవంతం ఏమీ" అన్నాడు సుధీర్.

నా అభిప్రాయాలు వేరు నేను వివాహం చేసుకున్న తరువాతనే ఆ వ్యక్తిని ప్రేమించాలి. వివాహబంధంలో వున్న ఆ గొప్పతనాన్ని వివాహానికి ముందే ఆ పురుషుని సాంగత్యం అనుభవించకూడదని, వివాహానికి ముందుగా ఎటువంటి ఉద్రేకాలకి లోనుకాకూడదు. ఆ పురుషునితో కలిసి మెలసి తిరుగుతూవుంటే అందులో క్రొత్తదనం ఏమీ వివాహానంతరం ఉండదు. అందుకే నా తల్లిదండ్రుల అంగీకారంతో వాళ్ళు తీసుకొని వచ్చిన వ్యక్తినే వివాహం ఆడాలని సంఘంలో వేలు పెట్టి చూపించుకోకూడదని. ఇవన్నీ నా కోరికలు. మీ నాన్నగారు మీ కోరిక అంగీకరించినా మా నాన్నగారు ఇటువంటి విషయాలలో మాత్రం అంగీకరించరు. ఆ సంగతి నాకు పూర్తిగా తెలుసు.

ఆమె మాటలను మధ్యలోనే ఆపుతూ "మీ నాన్నగారిని నేను వెళ్ళి అడిగితే మీకేమైనా అభ్యంతరమా?"

వద్దు...వద్దు అంత పని మాత్రం చేయవద్దు. నా చదువు ఇంకా ఒక ఏడాది ఉంది నేను ఇక్కడ మర్యాదగా ఉండి చదువుకుంటున్నానని అనుకుంటున్న నా తల్లి దండ్రులకు అపనమ్మకం మాత్రం కలుగ చేయవద్దు అంది కృళ్ళిపడి.

ఆమె మనస్తత్వం అర్థంగాని సుధీర్ వికలమైన మనస్సుతో "మీరు బాగా ఆలోచించుకొని ఏ సంగతీ తెలియజేయండి. తొందరలేదు వస్తాను" అని లేచి నిలబడ్డాడు ఇన్నాళ్ళ తన బంగారు కలలు ఒక్కసారి కరిగిపోయాయని అనుకుంటూ.

ఎంత ఆలోచించినా ఇంతకంటె వేరే ఏం చెప్పలేను, మీ మనస్సు కష్టపెట్టిన దాన్ని అయితే క్షమించండి వస్తా అని బస్సుస్టాండు వైపు నడిచి బస్సు ఎక్కింది.

• • •

తన గుండె గుబులు అనుమానం తేలిపోయింది. తన మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న అమ్మని నాన్నగారిని అనవసరంగా బాధ పెట్టాడు. పిలిచి పెళ్ళాడుతామంటే ఎలాగూ చులకనే ఈ ఆడవాళ్ళకి. మొన్న అమ్మ నాన్నగారు కనుమ చూసిన అమ్మాయి ఎంతో బాగుందని తనకి వీలు అయినపుడు వచ్చి చూడమని వ్రాసారు అని ఒక నిశ్చయానికి వచ్చిన సుధీర్ మరునాడు శనివారం బస్సులో బయలుదేరాడు. శనివారం, ఆదివారం రెండు రోజులు కాలేజీకి శలవని శుక్రవారంనాడే బయలు దేరింది బస్సులో యిలమంచిలికి కవిత.

♦ ♦ ♦

"ఏమండీ! ఏ ఉత్తరం లేకుండానే అదృష్టం బాగుంది అమ్మాయి వచ్చింది. రేపు ఆదివారం వాళ్ళ అబ్బాయి ఊరు నుండి వస్తాడేమో కనుక్కోండి కనుక్కొని అబ్బాయిని తీసుకొని రమ్మని చెప్పండి వాళ్ళు అంతగా ఇష్టపడ్డ సంబంధం ఆలస్యం చేస్తే వాళ్ళు తిరిగి పోవచ్చు" అని భర్తకి అన్నం వడ్డిస్తూ చెప్పింది సత్యవతి.

ఈ రోజు మధ్యాహ్నం వెళ్ళాలని అనుకుంటున్నాను వెళతాను. మొన్న వారం రోజుల క్రితం సుబ్బారావు గారు కనిపించి వాడింకా రాలేదయ్యా వస్తే తప్పకుండా తీసుకొచ్చి అమ్మాయిని చూపిస్తాను. వాకూ తొందర

గానే చేయాలని ఉంది అన్నారతను, అని భార్యకి చెప్పి చెయ్యి కడుక్కొని లేచారు శంకర్రావుగారు.

* * *

"బాబూ! సుధీర్! నా మాట వినరా అమ్మాయి చక్కగా బంగారం బొమ్మలా ఉంది. చదువు పని పాట వచ్చిన పిల్ల నీకు మళ్ళీ బుద్ధి పుడుతేగాని ఏ నెల రెండు నెలలకో ఒకసారి వస్తావు ఇంత దగ్గరలో ఉంటూ చక్కగా ఏ పదిహేను రోజులకో వారం రోజులకో సారి రావాలిగాని ఏమిటా మొండితనం నన్ను చూడాలని అనిపించదా" అంది అద్దం ముందు నిలబడి తల దువ్వుకుంటున్న కొడుకు సుధీర్‌తో సుమతి.

ఎందుకు చూడాలని ఉండదమ్మా! ఆదివారం నాడు ఏదో సినిమాకో పిక్నిక్‌కో అని ఫ్రెండ్సు బలవంతం చేస్తే కాదనలేక వెళ్ళడం చేత రావడం లేదు ఇక ముందు, వారం వారం వస్తానుగా ఇంతకీ ఇప్పుడు ఎందుకొచ్చానని అనుకుంటున్నావు నీ కోరిక తీర్చాలనే. నువ్వు చూసి అంతలా పొగుడుతున్న ఆ అమ్మాయిని చూడాలనే వచ్చేను" అన్నాడు వికలమైన మనస్సుతో. ఎంత త్వరగా నేను వివాహం చేసుకుంటే అంతత్వరలో కవితను మరచిపోవడానికి ప్రయత్నం చేయవచ్చు తన గది కూడా అక్కడ నుండి మార్చుకుంటె ఇంకా మంచిది తనకి ఆ అమ్మాయి తరచూ కనిపించదు అనుకున్నాడు సుధీర్.

"నా బాబే నా బంగారు కొండ నా తండ్రి నా మాట ఎప్పుడు కాదన్నాడు నిన్న మీ నాన్న వాళ్ళకి కబురించి అమ్మాయి కూడా వూరి నుండి వచ్చింది. రమ్మనమని చెప్పారంట. అతను కొడుకు తన అభిప్రాయాన్ని తెలియపరచటమే ఆలస్యం అయిందన్నట్లు అమ్మాయిని చూడాలని తయారై పోయిందామె. ఏమండీ మీరు కూడా రాకూడదూ. "అబ్బాయి ఆ అమ్మాయిని చూడ్డానికి ఇష్టపడ్డాడు అన్నారు. ఉత్సాహంతో సుబ్బారావుగారు నేనెందుకు మీరు వెళ్ళి చూసి రండి వాడికి నచ్చినట్లయిన తక్కిన విషయాలు తరువాత మాట్లాడుతాను" అన్నారు.

"సరే" అని బయలుదేరారు తల్లి కొడుకులు.

* * *

అమ్మా కవితా ఈ రోజు ఆ అబ్బాయిని తీసుకొని వాళ్ళు వస్తారుట తొందరగా తెములు అన్నారు సత్యవతమ్మగారు.

అన్న మాటను వాళ్ళు నిలబెట్టుకుంటున్నందుకు వాళ్ళ మంచి గుణానికి మెచ్చుకోకుండా ఉండలేక పోయింది. కానీ సుధీర్ తనని వివాహం ఆడతానని అడిగితే నిరాకరించినందుకు మనస్సులోనే కొంచం బాధ అనిపించింది ఏం చేయటం ఈ కాలం మొగవాళ్ళమీద తనకి నమ్మకం లేక పోవడం చేత, తన కర్తవ్యం తన తల్లి దండ్రులకు తన వలన ఎటువంటి అపఖ్యాతి రాకూడదని. అందుకే తాను నిరాకరించింది. పాపం అతనెంత బాధ పడుతున్నాడో ఏమో అని అనుకుంటూ కనకాంబరం రంగు వుల్ వాయిల్ చీర, అదేరంగు బ్లవుజు తలలో వికశించిన కనకాంబరాల మాలతో చక్కగా తయారై తన నిడుపాటి జడ పాయలు అల్లుకుంటూ "కాంతా వాళ్ళు రాగానే నాకు చెప్పవే" అంది కవిత. వీధిలో గుమ్మం ఎక్కుతూ వుంటే సుధీర్‌కి అతని తల్లికి ఎదురు వెళ్ళారు శంకర్రావుగారు సత్యవతమ్మగారు. రండమ్మా...రండి లోపలికి అని ఆహ్వానించారు సోఫాలో కూర్చొని నాలుగు వైపులకి చూడసాగాడు సుధీర్. వాళ్ళకి అల్పాహారాలు అందించాలని లోపలికి వెళ్ళింది సత్యవతి.

"అక్కా వాళ్ళొచ్చారు" అంది కాంత.

కాఫీ ఫలహారాలతో హాల్లోకి వెళ్ళి అవి వాళ్ళకి అందించింది. సత్యవతి లోపలికి వెళ్ళింది అమ్మాయిని తీసుకొని రావడానికి.

అమ్మా కవితా నువ్వు చాలా అదృష్టవంతురాలివే అబ్బాయి ఎంత అందంగా వున్నాడో మరి నేను వర్ణించి చెప్పలేను. పద వాళ్ళు ఎదురు చూస్తూ వున్నారు అని అమ్మాయిని తీసుకొని వచ్చిందామె. అంతే సుధీర్ ఆనందానికి అంతులేక పోయింది. తన కళ్ళని తానే నమ్మలేక పోయాడు ఏమిటిది కలా నిజమా? నేను చూస్తున్నది. ఆ రోజు నాన్నగారు వచ్చి అమ్మాయిని చూడా

బనియన్ల తయారింపులో
మా ప్రత్యేక తయారింపులు
★గాయత్రి ఫైన్_సరైన కొలత
★విస్పా ఫైన్_సరైన కొలత
★T.N.H స్పెషల్_సరైన కొలత
★హాంక్ కాంగ్_(రీసైజు)
★నైలాన్ బనియన్లు(రీసైజు)
T.N.H. TRADE MARK
తయారించువారు:
ది నంజప్పా హోజయిసరీస్ తిరుపూరు_2

అని రమ్మంటే ఈ అమ్మాయని తెలియక ఎంత తెలివి తక్కువగా ప్రవర్తించాను నెల రోజుల క్రితం జరగవలసిన వివాహం నా అవివేకం వలన ఎంత పని జరిగింది. అమాయకంగా తన తల్లిదండ్రులు కుదిర్చిన వివాహమే చేసుకుంటానని అన్న తనకి తన్ని కోరినవాడే పెండ్లి చూపులకి రావటం ఆమె అదృష్టం ఇలా ఆలోచనా సముద్రంలో మునిగి తేలిపోతున్నాడు సుధీర్.

తల ఎత్తకుండా తల్లి వెనకే వచ్చిన సుధీర్ తల్లి ప్రక్కనే సోఫాలో కూర్చుంది. ఎవరూ తనని గమనించడంలేదని ఒక నిశ్చయానికి వచ్చిన కవిత తల ఎత్తి సుధీర్ వైపు చూసింది. ఇద్దరి కళ్ళు ఒక్కసారి కలుసుకున్నాయి. అంతే తన కనురెప్పలను క్రిందకి వాల్చుకొని ఏమిటీ వింత? అప్పుడు వచ్చిన వాళ్ళు సుధీర్ తల్లిదండ్రులా? నిన్న అతని మనస్సుని ఎంతో గాయపరిచానని ఇప్పటి దాకా ఎంతో విచారించింది కానీ తాను కలలో కూడా ఊహించనిది జరగడం ఎంతో ఆశ్చర్యంగా ఉంది. తనకి ముందే తెలిసిపోయింది ఈ సంబంధం సెటిల్ అయిపోయిందని. ఇంకా వాళ్ళేం చెపుతారో అని పాపం అమ్మ నాన్నగారు ఎదురు చూడాలి నావల్ల కట్నం కానుకల బాధ కూడా తప్పింది. అంతలా నన్ను ప్రేమించిన సుధీర్ కట్నం అడుగుతాడా.

కవిత వైపు చూసిన సుధీర్ చిన్నగా నవ్వాడు.

తను కూడా నవ్వి తల దించేసుకుంది.

వస్తానండి ఇంటికి వెళ్ళి ఏ సంగతీ రేపు వాళ్ళ నాన్నగారి చేత కబురు చేస్తాను అని లేచింది. సుధీర్ తల్లి ఆమె లేవడం చూసి తాను కూడా లేచాడు వస్తానండీ అని అందరినీ ఉద్దేశించినట్లు చెపుతూ కవిత వైపు కూడా చూసి చెప్పాడు.

* * *

ఇంటికి వచ్చి సుధీర్ ఆనందంతో ఒక్క గెంతు గెంతాడు తండ్రి గదిలోకి, వరండాలో ఉన్న సుబ్బారావు గారిని రెండు చేతులు పట్టి త్రిప్పి కుర్చీలో కూర్చో పెట్టాడు చిన్నతనం నుండి తల్లి దండ్రి దగ్గరా అభిమానంగా పెరిగిన సుధీర్ తల్లి దండ్రులంటే భక్తితో కూడిన భయం తప్ప మరి ఎటువంటి సంకోచం లేక పోవడంచేత "నాన్న నా పొరపాటుకి నాకు తగిన శాస్తే జరిగింది నేను ప్రేమించిన అమ్మాయి మీరు చూసిన ఈ అమ్మాయి ఒకటే అని తెలియక మీకు కలాసా అని చెప్పలేక నానా అవస్థా పడ్డాను. మొన్న సాయంత్రం ఆమెను కలుసుకొని నిన్ను వివాహం ఆడాలని అనుకుంటున్నాను. మీ రంగీకరిస్తే మా నాన్నకి తెలియచేస్తానన్నాను. అందుకామె ఇష్టపడలేదు మీ నాన్నగారు మీ కోసం అంగీకరించినా మా నాన్నగారు అంగీకరించరని తనకి లవ్ మేరేజంటే ఇష్టం లేదని అవి సక్సెస్ అవటం లేదని తాను వివాహం చేసుకున్నాకే అతనిని ప్రేమించాలని తన తల్లి దండ్రులు తీసుకొని వచ్చిన సంబంధమే చేసుకుంటానని చెప్పింది. అని ఇంకా ఏదో చెప్పుకొని పోతున్నాడు.

మధ్యలో అందుకొని "నాకు నచ్చినమాట అన్నవురా వెరిగుడ్ గరల్ ఈ నెలాఖరు లోపల నీవు రాకపోతే నీ మెడ తానా వంచి తీసుకొని వచ్చి చేయాలనుకున్నా మొదట ఆ అమ్మాయిని చూడగానే ఆ అమ్మాయి ఈ ఇంటికి తగిన కోడలు నీకు తగిన భార్య అని అనిపించింది" అన్నారు సుబ్బారావుగారు అబ్బాయి అంగీకారం తెలిసి ముచ్చట పడిపోతూ.

* * *

ఊరికి వెళ్ళిన కవిత ఇంకా రాలేదేం అని అనుకున్న సుచరిత లెస్సన్స్ అయిపోతున్నాయి వెంటనే బయలుదేరి రావాలని లెటర్ వ్రాసింది. అది అందుకున్న కవిత ఎలాగైనా వెళ్ళిపోవాలని ఆలోచించ సాగింది.

# అరుణ ::

రచన :

శ్రీమతి వసంత ఆర్.

స్త్రీకి కావలసిందేమిటి? వయసు వచ్చే అంతవరకు తల్లి దండ్రుల నీడల్లో వుంటుంది ఆటు తర్వాత వారి నిర్ణయ ప్రకారం నిర్ణయించిన వ్యక్తిని, భగవంతుడు అనుగ్రహించిన భర్తను, పెండ్లాడి వారితో సంసారం చేస్తూ. వారి అనుగ్రహం వలన, జీవిస్తూ వారి సంపాదనను సక్రమమైన రీతిలో ఖర్చు చేస్తూ జీవితాన్ని సాగిస్తుంది.

కాని భగవంతుడు ప్రతి మానవునికి ఏదో ఒక లోపం చేస్తూ వుంటాడు ఎందుకంటే "మానవునికి అన్ని సౌకర్యాలు కలుగ జేస్తే తన్ను మరచిపోతాడు కదా!... అని లోపం వుంచుతాడు."

నా పేరు అరుణ. నాకు నా అనే వార్లు ఎవ్వరు లేరు. నా తండ్రి చదువుకున్న వారు. బుద్ధిమంతుడైన వేణుని నాకిచ్చి పెండ్లి చేసి, కొంతకాలానికి కన్ను మూశారు. పోయిన జన్మలో నేను చేసుకున్న పూజాఫలితం నా భర్త నాకు ఏ కష్టం లేకుండా, నా మనసు తెలిసి నడచుకొనేవారు. నేను కూడ, వారికి ఏ బాధలు కలుగ కుండా ఎటువంటి పరిస్థితిలోను వారి మనసు ఎరిగి ప్రవర్తించేదాన్ని, నిజం చెప్పాలంటే మేము ఒకరి కొకరు మనసులు అర్థం చేసుకొని సంసారాన్ని నడచుకొనే వాళ్లము.

నేను కష్టంలో అయిన సుఖంలో అయిన భగవంతుని ఎన్నడూ మరచి పోలేదు. నాకు దేవుని మీద చాలా నమ్మకం వుంది. అందువలన ప్రతి రోజు స్నానం చేయగానే పూజా మందిరానికి వచ్చి పూజలు చేసి "భగవంతుడా! నన్ను నా భర్తను ఏ కష్టాలు కలుగకుండా చల్లగా చూడు." అని ప్రార్థించేదాన్ని. ఆదేవుడు కూడా నిర్మలమైన నా ప్రార్థను మన్నించి మాకు ఏ లోటు లేకుండా చల్లాగా చూస్తూ వచ్చాడు.

కాల చక్రంలో కొన్నాళ్లు వెలుతురు, తర్వాత చీకటి వుంటుంది. ఆ విధంగా మంచి రోజులు కొన్ని రోజులు, తర్వాత కష్టకాలం వచ్చింది. ఆ దేవునికి కూడా మామీద చిన్న చూపు కలిగింది. ఎంతో సంతోషంగా వుండే నా భర్త వేణు ఎందుకో కొన్నాళ్ళుగా నీరసంగా వుంటూ వచ్చారు. వారిని కారణం అడుగితే ఆఫీసులో పనులు వుండనో! లేక నీరసంగా వుండనో! బదులు చెప్పేవారు. ఇలాగే కొద్ది రోజులు గడిచినవి.

ఒకనాడు సాయంకాలం 7 గం|| లకు నా భర్త వేణు ఆఫీసునుండి నీరసంగా వచ్చి స్పృహలేక మంచం మీద పడిపోయారు. ఆ సమయంలో వారిని చూడగానే నాకు కాళ్లు చేతులు ఆడటంలేదు. సంతోషంగా వుంటూ వుండే నాకు ఒకేసారి ఏడ్పు వచ్చింది. అలాగ ఏడుస్తూ... ఏమండి! ఏమండి!... అని పలకరించాను.

కాని వారు పలుకలేదు. వెంటనే డాక్టరును పిల్చుకొని వచ్చి చూపించాను.

డాక్టరు మావారిని చాలా సేపు పరీక్ష చేశారు. ఇంతకు ముందెన్నడూ యిలాగా స్పృహలేక పడి పోయారా? అన్నారు. నేను "లేదండి! ఇదే మొదటి సారి నేను చూడడం" అంటూ ఏడుస్తూ జవాబు యిచ్చాను.

డాక్టరు వారికి ఇన్‌జక్షన్ యిచ్చి "మరేమి ఫరవాలేదు. ఇన్‌జక్షన్ యిచ్చాను" అరగంటలో స్పృహ వస్తుంది. అని చెప్పి మరేదో చెప్పడానికి సందేహించారు.

అంతలో నేను "చెప్పండి డాక్టరుగారు! మీరు

---

సంబంధం కాయం అయిపోయింది మరి వెళ్ళవద్దని తల్లి దండ్రులు బలవంతం చేయసాగారు.

నాన్నా వాళ్ళకి నేను చదవటం ఇష్టమే ఆరోజు అతని చెల్లెలు ఇంకా చదువుతారా ఆపేయకండి చదవండని అన్నది. ఈ ఒక్క ఏడాది చదివేస్తే నా డిగ్రీ వచ్చేస్తుంది. ఒక్కసారి వెళ్ళి నా ఫ్రెండ్సుకి చెప్పాలి ఈ సంగతి అంది కవిత.

(సశేషం)